క్లుప్తంగా

పీఎఫ్ సమస్యలు పరిష్కరిస్తాం



నర్వ: నిధి ఆప్కే నికాట్ 2.0 కార్యక్రమం ద్వారా పీఎఫ్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సుంధర్‌రావు, నర్సింహన్ అన్నారు. బుధవారం మండల పరిషత్‌లోని సమావేశంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మికులు పీఎఫ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రగతిశీల బీడీకార్మిక సంఘం అనుబంధం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్ అన్నారు. పేరు, ఆధార్, వయస్సు ఇతర సమస్యలతో బెనిఫిట్స్ ఆగిపోయాయని కార్మికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీడీ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి



నర్వ: ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ఎంతో కృషిచేస్తుందని ఎంపీపీ జయరాములు శెట్టి అన్నారు. బుధవారం మండల పరిషత్ ఆవరణలో నిర్వహించిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార్మికులు పంపిణీ చేసిన చేపపిల్లలు చాలా చిన్నవిగా ఉన్నాయని సైజు 80నుంచి 100ఎంఎం సైజు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ మేరకు 10 గ్రామాల్లోని నోటిఫైడ్ చెరువులలో వదిలేందుకు 13లక్షల 26వేల ఉచిత చేపపిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి, విండో వైస్‌చైర్మన్ లక్ష్మన్న, కో -ఆర్డినేటర్ చిన్నయ్య, మత్స్య కార్మిక సంఘం డైరెక్టర్ యాంకి రాములు, బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరుల సంఘం ఎన్నిక



మద్దూరు: కొత్తపల్లిగొర్రెల కాపరుల సంఘం మండలాధ్యక్షుడిగా అల్లిరాజును ఎన్నుకున్నారు. బుధవారం కొత్తపల్లిలో నిర్వహించిన కమిటీని జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అంజి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కార్యదర్శి మల్లేష్, కోశాధికారిగా మనెయ్య, కార్యవర్గ సభ్యులు లింగప్ప, మహేందర్, బాలకిష్టయ్య, కృష్ణయ్య, అంజి, వెంకటయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ సేవలు మరువలేనివి



ధన్వాడ: మండల పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ సేవలు మరువలేనివని వ్యవసాయ సహకర సంఘం మాజీడైరెక్టర్ శివాజీ అన్నారు. బుధవారం పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్‌కు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలుగు విధులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికీ సాయం అందించే వ్యక్తి బదిలీపై వెళ్తుంటే ఒక వైపు బాధగా ఉందన్నారు. కొత్తగా వచ్చిన సబ్ పోస్ట్‌మాస్టర్ తిరుపతికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లాలోని పోస్టుమాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ



కోసి: కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రేషన్‌సరుకుల నిల్వకేంద్రం (ఎంఎల్ఎస్ పాయింట్)ను తహసీల్దార్ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిల్వ ఉన్న సరుకులు, ఆన్‌లైన్‌లో నమోదుచేసిన నిల్వ వివరాలను పరిశీలించారు. సరుకులు పంపిణీ చేస్తున్న దుకాణాల వివరాలు, సరఫరా తీరును అడిగి తెలుసుకున్నారు. స్టాక్ పాయింట్ డీటీ హేమ్లానాయక్, రెవెన్యూ సిబ్బంది హన్మంతు ఉన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు



మాగనూర్‌లో...



సింగారంలో నిమజ్జనానికి తరలిన గణనాథుడు

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారం, జాజాపూర్, బండగొండ, కోటకొండ, తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను తొమ్మిదిరోజులపాటు పూజలు చేశారు. అర్ధరాత్రి నుంచి వినాయక ప్రతిమల ఊరేగింపు కొనసాగించి బుధవారం సాయంత్రం గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు పలుచోట్ల అన్నదానం చేశారు. పట్టణంలోని సాయివిజయకాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడికి మున్సిపల్ వైస్‌చైర్మన్, లయన్స్‌క్లబ్ డిస్టిక్ గవర్నర్ హరినారాయణ్‌బట్టడ్ బుధవారం పూజలు చేశారు. అదేవిధంగా జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడికి ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ప్రత్యేకపూజలు చేసి కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలో వినాయక ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం 9రోజుల పాటు పూజలందుకున్న వినాయకులను పలు మండపాల నిర్వహకులు నిమజ్జనానికి తరలించారు. అంతకుముందు భక్తులకు అన్నదానం చేశారు. అలాగే మారుతినగర్‌లో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. అలాగే బీసీకాలనీ, కంచుకోట, కోటపక్క, కుర్వ వీధిలో ఏర్పాటుచేసిన మండపాల వద్ద భక్తులు ప్రత్యేకపూజలు చేసి లడ్డువేలం పాట నిర్వహించి అన్నదానం చేశారు.



కృష్ణాలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం

మద్దూరు: మండలంలో గణనాథుల నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయా వీధుల్లో ప్రతిష్ఠించిన గణనాథులు తొమ్మిది పాటు పూజలు అందుకున్న వినాయకులను నిర్వహకులు నిమజ్జనానికి తరలించారు. ఉత్సవ ఉరేగింపు సందర్భంగా గణనాథుల ఎదుట చిన్నపెద్ద, మహిళలు తారతమ్యం లేకుండా నృత్యాలు చేశారు. ఆయా వినాయకుల వద్ద లడ్డువేలం నిర్వహించారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ పంచాయతీలో వాసునగర్‌లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో బుధవారం సాయంత్రం గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పూజలో పాల్గొని మాట్లాడారు.. వినాయక ఉత్సవాలను అందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహకులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవమ్మ, వైస్‌ఎంపీపీ ఈశ్వరప్పగౌడ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, తిమ్మరాజు, గణపతి పాల్గొన్నారు.

దామరగిద్ద: వినాయక నిమజ్జనోత్సవాలు దేశ సంఘటితానికి ప్రతీక అని ఎంపీపీ నర్సప్ప, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, సర్పంచ్ ఆశమ్మ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన వినాయక నిమర్జనోత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం లడ్డూ వేలం నిర్వహించారు.

మాగనూర్: మండలంలోని ఆయాగ్రామాల్లో వినాయక నిమజ్జనం బుధవారం సాయంత్రం చేశారు. ఈ మేరకు గజ్జరందొడ్డిలో లంబోదరుడి లడ్డువేలం పాటలో రూ. 53వేలకు గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి దక్కించుకున్నారు. అనంతరం గ్రామపెద్ద చెరువులో వినాయకుని నిమజ్జనం చేశారు.

ఊట్కూరు: మండలంలోని బుధవారం ప్రశాంతంగా వినాయక నిమజ్జనం ముగిసింది. గత 9రోజులుగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు చేపట్టారు. మంగళవారం రాత్రి గ్రామ పురవీధులలో వినాయకుల శోభయాత్ర చేపట్టి బుధవారం మధ్యాహ్నం పెద్దచెరువులో వినాయకుల నిమజ్జనం చేశారు. డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో గట్టిపోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, భాస్కర్, నాయకులు భీంరాజు, రాములు, నర్సింహ, వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మద్దూరులో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



ఊట్కూరులో వినాయకుడి నిమజ్జనం చేస్తున్న భక్తులు

పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం

మాగనూర్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం ఒక్క పీఆర్టీయూ ద్వారానే సాధ్యమవుతుందని మండల అధ్యక్షుడు నరేందర్ అన్నారు. బుధవారం మండలంలోని గురువలింగంపల్లి, తళంకేరి, కొత్తపల్లి, నేరడగం, వర్కూర్, ఉజ్జెల్లిగ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వనమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం ఒక్క పీఆర్టీయూ ద్వారానే సాధ్యమన్నారు. 317సమస్య కూడా అతిత్వరలోనే పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, నాయకులు బలరాం, నర్సింహారెడ్డి, సాయిబాబా, రమేష్‌గాయత్రి, శ్రీనివాసులు, ఉమామహేశ్వరి, స్వప్న, రాజేశ్వరి, భవ్యశ్రీ, జ్యోతి పాల్గొన్నారు.



సభ్యత్వనమోదు చేస్తున్న నాయకులు

టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

మరికల్: మాధవరం శివారులోని గుట్టలనుంచి అక్రమంగా తరలిస్తున్న మోరాన్ని అడ్డుకోవాలని గ్రామస్తులు బుధవారం రాత్రి టిప్పర్లను అడ్డుకున్నారు. గుట్టల నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ ముందు నుంచి టిప్పర్ల ద్వారా మోరం తరలిస్తున్న అధికారులు కళ్లు మూసుకున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. అక్రమంగా మోరం తరలిస్తున్న వారిపై కేసులునమోదు చేయాలని టిప్పర్ల ముందు బైటాయించారు. అధికారులు వచ్చి చర్యలు తీసుకునేవరకు వాటిని వదిలేదిలేదని ఆందోళన చేశారు.



టిప్పర్లకు అడ్డుకొని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మూడోరోజూ కొనసాగిన ఆశల సమ్మె



మక్తల్‌లో ..

నారాయణపేట: ఆశలకు కనీసవేతనం రూ. 18వేలు అమలు చేయాలని కోరుతూ.. జిల్లా ఆస్పత్రిలోని పీపీ యూనిట్ ఎదుట ఆశ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు.. జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ.. చాలిచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్న ఆశలకు కనీసవేతనాలు అందించడంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్ బాలాజీకి అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలమణి, నాయకులు రాధిక, స్వాతి, కె.లక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాగనూర్: ఆశ కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరవధిక సమ్మె కార్యక్రమం మూడోరోజూ కొనసాగింది. అనంతరం అక్కడి నుంచి మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి చేరుకుని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్ నాగరత్నంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శాంతమ్మ, రేణుక, పద్మమ్మ, అనురాధ, శృతి, పారిజాత, అనిత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: తమ సమస్యల సాధనకోసం చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆశలు మూడో రోజు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 18 వేలు అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, కనీసవేతనం చట్టం, ప్రమాదబీమా, రిటైర్మెంట్‌బెనిఫిట్స్ అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, ఆశకార్యకర్తలు అంజమ్మ, మంజుల, అనిత, అరుణ, ప్రభావతి, పారిజాత పాల్గొన్నారు.



నారాయణపేటలో డాక్టర్ బాలాజీకి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

మక్తల్: ఆశకార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు మండల కన్వీనర్ గోవింద్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి ఆశకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం కర్ని డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గోవింద్‌రాజు, ఇందిర, అనిత, యశోద, గోవిందమ్మ, పార్వతమ్మ, అమీనా, అనురాధ, నర్సమ్మ, వెంకటమ్మ, రస్వాతి తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్ కోసం సంప్రదించండి

నర్వ: దివ్యాంగుల బస్‌పాస్‌కోసం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సంప్రదించాలని ఏపీఎం చంద్రశేఖర్ తెలిపారు. అర్హులైన వారు తమ సదరం సర్టిఫికెట్స్ జిరాక్స్, రెండుపాస్‌ఫొటోలు, రూ.70 చెల్లించి కార్యాలయంలో అందించాలన్నారు. రెండురోజుల తర్వాత బస్‌పాస్ అందిస్తామన్నారు. అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రతి చేనేత కార్మికుడికి పథకాలు అందించాలి

ధన్వాడ: ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వ పథకాలు అందించాలని సహకార సంఘం అధ్యక్షుడు మాకం సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చేనేత సహకార సంఘం పరిధితో జియోట్యాంగ్ చేసిన వారు 19మంది మాత్రమే ఉన్నారని, దీంతో మిగితా కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ప్రభుత్వం గుర్తించి ప్రతి జియోట్యాగింగ్ ఉన్నవారికి మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరిని అర్హులుగా ప్రకటించాలని కోరారు. విజయ్‌కుమార్, గోపికృష్ణ, బాలయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మక్తల్: పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు పీఎఫ్‌సదుపాయం కల్పించాలని బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఖానాపూర్ వద్ద పంప్‌హౌజ్ ఆపరేటర్లు, కార్మికులు నిరసనవ్యక్తం చేశారు. ఈ మేరకు ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ.. కార్మికుల వేతనాలు చెల్లించకుంటే ఆందోళన చేపడుతామన్నారు. ఆంజనేయులు, సత్యనారాయణ, రమేష్‌రావు, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

ఇంటింటి నుంచి మట్టి సేకరణ

నారాయణపేట రూరల్: మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో బుధవారం మేరి మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సిద్దప్ప ఇంటివద్ద మట్టిని తీసుకుని ఢిల్లీలో నిర్మిస్తున్న స్వాతంత్ర్య సమర యోధుల స్థూపం నిర్మాణానికి పంపించారు. అప్పట్లో ఆయన నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మక్తల్: దేశరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు మేరి మట్టి-మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రజాపతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కలశాలలో మట్టిని సేకరించారు. కార్యక్రమంలో పోస్టల్ ఎస్పీ ఎంఏ అలీం, సబ్‌డివిజన్ రవికుమార్, విద్యాసాగర్, బీపీఎం రాజేష్, కౌన్సిలర్ కర్ని లక్ష్మి, జయశ్రీ, కర్నిస్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



అప్పిరెడ్డిపల్లిలో మట్టిని అందిస్తున్న నాయకులు

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

నారాయణపేట రూరల్: మండలంలోని చిన్నజట్రంలో బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీధర్, వెంకటేష్, రాము, ఆంజనేయులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీ భక్తమార్కండేయస్వామి ఆలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉదయభాను మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుడని అన్నారు. ఆయన చేనేత కార్మికుల కోసం ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కెంచె బాలారాజు, శ్రీనివాసులు, మాకం సురేందర్, శివాజీ, వెంకట్రాములు, గండిబాల్‌రాజు, వెంకట్రాములు, కెంచె బాలయ్య, రంగయ్య, బోగంబాలప్ప, మాకం వీరేష్‌తో, విజయ్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.



నారాయణపేటలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ధన్వాడలో..

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బుధవారం సమ్మె నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ప్రమాద, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఆంజనేయులు, జిల్లా నాయకులు నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, జమున, మంజుల, రాధిక, శ్రీలత, జయమ్మ, కవిత, సుకన్య, సునీత, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో మాట్లాడుతున్న ఆంజనేయులు

అంగన్‌వాడీల వంటవార్పు

మద్దూరు: తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె బుధవారంతో 17 రోజుకు చేరింది. తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ, అంగన్‌వాడీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీలకు నెలకు రూ.26వేల వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శశికల, పుష్ప, వరలక్ష్మి, వాణీశ్రీ, అంజమ్మ, కవిత, భాగ్యమ, ప్రజాసంఘాల నాయకులు హన్మంతు, అశోక్ పాల్గొన్నారు.

సర్వేను అడ్డుకున్న కొనుగోలుదారులు

ధన్వాడ: ప్రభుత్వ స్థలంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని ఒకవర్గం.. ఇది మేం కొనుగోలు చేసిన స్థలం అంటూ మరోవర్గం తోపులాటతో అధికారులు సర్వే చేయకుండానే వెనుదిరిగారు. మండలంలోని కిష్టాపూర్‌లో సర్వే నం.142లో గ్రామ కంఠం భూమి ఉంది. ఇది ఉపసర్పంచ్ శ్రీనివాసులు వర్గానికి చెందిన కొందరు 14 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశామని రెండు నెలల క్రితం గుడిసెను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాదర్శి గుడిసెను తొలగించేందుకు సహకరించాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కానీ, తర్వాత సర్వే పూర్తి స్థాయిలో జరగలేదని పంచాయతీ నుంచి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామానికి చెందిన జేఏసీ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి కలెక్టర్ ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సూచన మేరకు జిల్లా సర్వేయర్ ఏడీ రామాంజనేయులు బుధవారం సర్వే చేసేందుకు రాగా.. ఉపసర్పంచ్ శ్రీనివాసులు వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో జిల్లా సర్వేయర్ ఇక్కడ జరిగిన గొడవపై కలెక్టర్‌కు రిపోర్టు చేస్తానని వెళ్లిపోయారు. దీనిపై రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఇతరులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. నిధులు వెనక్కి వెళ్లేలోగా పంచాయతీ భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



సర్వేని అడ్డుకున్న ఉపసర్పంచ్ శ్రీనివాస్ వర్గం వారు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



నాటకాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆత్మకూర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పుర చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. బుధవారం ఎంవీ రామన్ హైస్కూల్‌లో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హై సేవా, వేస్ట్ టూ వండర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పరిశుభ్రత, స్వచ్ఛతపై నాటకాల ప్రదర్శన చేశారు. పనికిరాని వస్తువులను పారవేయకుడా ఎన్నో రకాల కళాకృతులను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థుల నైపుణ్యం అమోఘమని కొనియాడి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, రవికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆన్సీ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

అమరచింత: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం డీఎంఅర్‌ఎం ప్రభుత్వపీహెచ్‌సీలో వైద్య పరీక్షలు నిర్వహించామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్‌ఖాజా తెలిపారు. నిత్యం రహదారుల శుభ్రతతో పాటు డ్రెయినేజీల శుభ్రతలో పాల్గొంటున్న కార్మికులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి నెల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి కేటీఆర్ చొరవతో మున్సిపల్ అభివృద్ధితో పాటు స్వచ్ఛ మున్సిపల్ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వైద్య పరీక్షలు, దుస్తులు, రక్షణ కవచాలు అందిస్తున్నామన్నారు. అలాగే పట్టణంలోని జాతీయ నాయకుల విగ్రహాల వద్ద స్వచ్ఛత పనులను చేపట్టి పరిసరాలను శుభ్రపరిచినట్లు కమిషనర్ తెలిపారు. బాలగోవింద్, ఆర్ఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నారాయణపేట రూరల్: అప్పిరెడ్డిపల్లి శివారులోని శ్రీరాముడి ఆలయ పున:నిర్మాణానికి జాజాపూర్‌కు చెందిన వైద్యదంపతులు బుధవారం రూ.లక్ష విరాళం చెక్కును అందజేశారు. ఈ మేరకు డాక్టర్ రజిని, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి మందిరంలో పూజలు చేసి కమిటీ సభ్యులకు చెక్కును అందించారు. సుభాన్‌రెడ్డి, విశ్వనాథ్, బాలప్ప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

... Sale Deed ... (Mortgage) ...

Residential House open plot No. 285 total admeasuring 150 sq.yards, in sy.nos. 130/A, 130/AA, 130E, 131A, 131AA & 131E, block No. 4, situated within the limits of Makthal Municipality, ventured as Raja Rajeshwari Colony, Narayanpet Dist. హద్దులు : East : plot no. 330, West : 20 ft road North : plot no. 286, South : plot no. 284

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

